విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 20 - 02 - 2025

# కార్పొరేట్ కళాశాలలో ఆత్మహత్యలు.. పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

ఉరవకొండ, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పలు కార్పొరేట్ కళాశాలలో నానాటికి ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. అయితే ఆత్మహత్యల కు కారకులైన భాగ్యలపై యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడంలో, ఆ కళాశాలలను సీజ్ చేయటంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదంటూ విద్యార్థి సంఘాలు సమాఖ్య నేతలు తూర్పారబట్టారు. కార్పొరేట్ కళాశాలలకు కొమ్ముకాస్తూ, తాబేదారులుగా వ్యవహరిస్తున్న సంఘటనలు తీవ్రంగా ఖండించారు. చోద్యం చూస్తున్న అధికారిని తక్షణమే సస్పెండ్ చేసి ఆత్మహత్యలపై జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి చే మెజిస్ట్రీరియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిజ నిర్ధారణ కమిటీని వేసి నిజాలను నెగ్గు తేల్చాలని పట్టుబట్టారు. నిజాలు నెగ్గు తేల్చే వరకు తగ్గేదే లేదంటూ ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామంటూ విద్యార్థి సంఘాల నేతలు అధికారులను హెచ్చరించారు.



అనంతపురం నగర శివారు ప్రాంతంలో నిన్నటి రోజున ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి పక్కనే ఉన్న తోటలో చెట్టుకు ఉరి వేసుకొని మరణించడం జరిగింది

ఈ మృతి పైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ జిల్లా ఆర్ ఐ ఓ చోద్యం చూస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు

విద్యాసంస్థలలో శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడు అంటే విద్యాసంస్థల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థ-మవుతుందన్నారు ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులను బాధ్యతతో చూసుకోవాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యం పైన లేదా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఐఓ స్పందించి జిల్లాలో వరసగా నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఇంతవరకు ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు..

విచారణ జరిపి ఆ నివేదికను పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో ఆర్.ఐ ఓ వ్యవహరిస్తున్నారని తూర్పారబెట్టారు..

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు వంశీ చందు మంజు ఉమా మహేష్ నాని సమీర్ పవన్ సాయి కార్తీక్ యశ్వంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి భీమేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

# రైతులు అమ్మిన కందుల నగదును తక్షణమే రైతు ఖాతాలో జమ చేయండి



శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లాసమితి ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయం నందు రైతులు కొనుగోలుకు కేంద్రాల్లో అమ్మిన కందులకు నగదును రైతుల ఖాతాలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ,జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందించడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ, జిల్లాలో కంది పంటనుమంచిదిగుబడి ఆశించి రైతులు సాగు చేస్తే కనీసం 6,7 రావాల్సిన దిగుబడి కేవలం ఒకటి,రెండు క్వింటాళ్లు రావడం జరిగింది అందువలన రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై గిట్టుబాటు ధర లేక నష్టపోవడం జరుగుతున్నది ప్రభుత్వం 7550 కంది పంటకు మద్దతు ధర ప్రకటిస్తే ఏ మూలకు సరిపోవడం లేదు అందుకే 2450 బోనస్ ప్రకటించి రైతులకు క్వింటాకు 10,000 ప్రకారం అందించాలి. అప్పుడే రైతులకి న్యాయం జరిగేది జిల్లాలో దాదాపుగా 50000 హెక్టార్లల లో కందిపంటసాగుచేసిన చీడపీడలతో వర్షాభావంతో పూత పింద రాలిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక ఇబ్బంది పడుతున్నారు, అందుకోసం మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన కందులకు తక్షణమే రైతుల ఖాతాలోనగధు జమ చేయాలి అని కలెక్టర్ సమస్యను తీసుకుపోగా అక్కడ ఉండే జిల్లా అధికారులకు

మార్క్ ఫెడ్ అధికారులు

కలెక్టర్ కార్యాలయం దగ్గరికి వారిని రమ్మని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. వారితో మాట్లాడి రైతులకు నగదును జమ చేసే విధంగా ఆదేశిస్తామని జిల్లా రైతు సంఘం కమిటీకి హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు మధు యాదవ్, శ్రీకాంత్ ,ఏఐవైఫ్ జిల్లానాయకులు,ధను, అశోక్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

# 21వ తేదీ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ధర్నా...

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ధర్నా
- గతం లో రెవెన్యూ అధికారుల నిర్లక్షం తో నిండు ప్రాణం బలి
- హత్య జరిగిన నెలలు గడుస్తున్న 53సెంట్ల భూమిని సర్వే చేయని రెవెన్యూ సిబ్బంది
- వాయిదాలు వేస్తూ నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్న రెవెన్యూ సిబ్బంది
- రెవెన్యూ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఎస్పీ చిందనురు నాగరాజు



రాయదుర్గం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

బొమ్మన హాల్ మండలం లోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లో భారీగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మీడియా సమావేశం లో పేర్కొన్నారు.

కృష్ణమూర్తి అనే వ్యక్తిని బొమ్మనహాల్ మండలం చంద్రగిరి గ్రామం 17 /11 /2024 తేదీన రాత్రి 8 గంటల 45 నిమిషాలకు హత్యకు గురి అయిన విషయం అందరికీ తెలిసినదే ఈ హత్య ముఖ్య ఉద్దేశం కేవలం 53 సెంట్లు స్థలానికి సంబంధించిన విషయం. ఈ స్థలం విషయంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ చేసిన నిర్లక్ష్యమే కారణం. ఈ స్థలానికి సర్వేకు సంబంధించి ఎమ్మార్వో గారిని కలవడం జరిగింది. దాదాపు ఒక నెల నుండి వాయిదాలు వేసుకుంటూ వస్తూ చివరకు ఈనెల 21వ తేదీ సర్వే చేస్తామని నోటీసు కూడా పంపించడం జరిగింది. ఈరోజు అనగా బుధవారం ఉదయం ఫోను ద్వారా మాకు ఒక లాయర్ నోటీసు పంపించడం జరిగింది. అందుకోసం సర్వే వాయిదా వేస్తున్నాము అంటూ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్పారు.లాయర్ నోటీస్ కి ఎలా వాయిదా వేస్తారు బీఎస్పీ నాగరాజు ప్రశ్నించారు. ఇలా నిర్లక్ష్య సమాధానం తో చెప్పుకుంటూ సర్వే వాయిదా వేస్తూ ఉంటే మరొక హత్య జరిగేంతవరకు ఈ అధికారులు స్పందించరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 21వ తేదీన సర్వే జరుపకపోతే బహుజన్ సమాజ్ పార్టీ భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ కాసాని నాగరాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకే కుల్లాయప్ప సీనియర్ నాయకులు జిలాన్ భాష అనంతపురం నియోజకవర్గ అధ్యక్షులు హరిప్రసాద్ మరి కొంతమంది నాయకులు పాల్గొనడం జరిగింది. పూర్తి వివరాలు 21వ తేదీ ధన రోజు మీడియా ముందుకి పెడతామని చెప్పేసి తెలియజేయడం జరిగింది.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే శ్రావణ శ్రీ వినతి పత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి ఎమ్మెల్యే శ్రావణశ్రీ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పరిపాలనలో విద్యారంగాన్ని నియోజకవర్గంలో అస్తవ్యస్తం చేశారని ప్రశ్నించిన విద్యార్థి నాయకుల మీద నిర్బంధం ప్రయోగించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో కూడా అనేక రకాలుగా విద్యారంగ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరామన్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గానికి సంబంధించి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయించాలని కోరామన్నారు. సింగనమల మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయించాలన్నారు. కళాశాల వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించాలని కోరారు. అదేవిధంగా గార్లదిన్నె మండలానికి సంబంధించి అమ్మాయిలకు సంబంధించిన యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయించాలనీ



కోరామన్నారు. అలాగే గార్లదిన్నె మండల కేంద్రంలో ఒక్క ప్రభుత్వ సంక్షేమ వసతిగృహం కూడా లేదన్నారు. కేజీబీవీలు గురుకులాలకు సంబంధించిన సీట్ల సంఖ్యను పెంచాలని ఆ విధంగా కృషి చేయాలన్నారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ కు సంబంధించి బస్సు రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలకు సంబంధించి భవనాల సంఖ్యను పెంచి నిర్మాణం చేయించాలని కోరామనిఆన్నారు. వీటిపై ఎమ్మెల్యే శ్రావణశ్రీ గారు సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశాల వేదికగా విద్యారంగ సమస్యల మీద మాట్లాడి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోము, నాగభూషణ్, సాయి కృష్ణ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతికి ముఖ్య అతిథులకు హాజరైన డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్,

కూడేరు, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి కలగళ్ల రోడ్డు లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కూడేరు మండల శివాజీ వంశస్థులు మరియు కూడేరు ఆర్ ఎస్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు నిర్వహించిన చత్రపతి శివాజీ జయంతికి డిప్యూటీ తహశీల్దారు, సూర్య ప్రతాప్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం సూర్యప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజు భారతదేశ చరిత్రలో ఒక మహోన్నత వీరుడుఅని 1630 ఫిబ్రవరి 19న శివ్నేరి కోటలో జన్మించిన ఆయన మరాఠా సా-మ్రాజ్యాన్ని స్థాపించారు.అని తల్లి జీజాబాయి నుండి నీతి, ధర్మం, దేశభక్తి వంటి విలువలను నేర్చుకున్నారుఅని తెలిపారు .

శివాజీ చిన్నతనం నుండే యుద్ధ విద్యలు, రాజనీతి అభ్యసించారు.అని 16 సంవత్సరాల వయసులోనే తొరణ కోటను స్వాధీనం చేసుకోవడంతో ఆయన వీరగాథ ప్రారంభమైంది. అని గెరిల్లా యుద్ధ తంత్రాలతో మొగల్ సా-మ్రాజ్యాన్ని ఎదుర్కొని విజయం సాధించారు.అని తెలిపారు

హిందూ స్వరాజ్య స్థాపన కోసం పాటుపడ్డ శివాజీ, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అని ఆయన పరిపాలనలో అన్ని మతాల ప్రజలకు



సమాన గౌరవం లభించిందని తెలిపారు.వ్యవసాయదారులను ప్రోత్సహించి, పన్నుల భారం తగ్గించారు.అని శివాజీ మహారాజు నాయకత్వం, ధైర్యసాహసాలు, ప్రజాహిత కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన జీవితం నుండి దేశభక్తి, ధర్మపాలన, సమానత్వం వంటి విలువలను నేర్చుకోవచ్చు.అని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, సూరిబాబు, కుమార్ గౌడ్ చత్రపతి శివాజీ వంశస్థులు ఆర్ఎస్ఎస్ సభ్యులు, కూడేరు మండల యూత్ తదితరులు పాల్గొన్నారు.

# జె. యన్. టి. యు. వి. సి. నీ మర్యాదపూర్వకంగా కలిసిన యన్. ఆర్. ఐ. విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)

అనంతపురంఈరోజు పట్టణంలోని జె. యన్. టి. యు.వైస్ ఛాన్సెలర్ గా నియమితులైన సుదర్శన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యన్ ఆర్ ఐ విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి,ఎండి వెన్నపూస చంటి రెడ్డి మరియు సిబ్బంది.ఈ సందర్భంగా ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ వీసీ గా మీ యొక్క అనుభవం అనంతపురం లోని ఈ యూనివర్సిటీ యొక్క కీర్తి,ప్రఖ్యాతలు ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయని సూచించారు. అదే విధంగా వీసీ సుదర్శన్ రావు గారు మాట్లాడుతూ యన్ ఆర్ ఐ ఇంటర్నేషనల్ జూనియర్



కాలేజ్ ను అనంతపురం లో స్థాపించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను ఇక్కడికి తీసుకురావడం శుభ పరిణామం అని తెలియజేస్తూయన్ ఆర్ ఐ విద్యాసంస్థలకు ఆల్ ది బెస్ట్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.డి వెన్నపూస చంటి రెడ్డి, అకౌంటెంట్ వెంకటేశు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
యాడికి మండల వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతులకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన నిరుద్యోగ అభ్యర్థులు బిసి కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను బుధవారం పరిశీలన చేసినట్లు ఎంపీడీవో వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ యాడికి మండల వ్యాప్తంగా 735 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా బుధవారం 281 మంది అభ్యర్థుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల, ఆదాయం తదితర ధ్రువపత్రాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేసినట్లు తెలిపారు.

## సైబర్ మోసాలపై అవగాహన




యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైబర్ మోసాలపై యాడికి సీఐ ఎం ఈరన్న యాడికి మండల పరిధిలోని భోయరెడ్డిపల్లి గ్రామము నందు ఉన్న ఆదాని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ నందు ఫ్యాక్టరీ కార్మికులకు సిబ్బందికి డిజిటల్ అవేర్నెస్ కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీని వాడుకుంటూ ఎవరు ఊహించని విధంగా సైబర్ నేరగాళ్లు పలు రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా తాము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని నమ్మించి ఆన్లైన్ బ్యాంకింగ్ వివరాలను రాబట్టుకొని ఓటీపీల ద్వారా మన బ్యాంకు ఖాతాలలో వున్న నగదును ఖాళీ చేస్తున్నారని, అటువంటి కాల్స్ కు మనం అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫ్యాక్టరీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు

## వివిధ కార్పొరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన



యాడికి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
యాడికి మండల వ్యాప్తంగా వివిధ కార్పొరేషన్ ల ద్వారా వెనుకబడిన తరగతులకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన నిరుద్యోగ అభ్యర్థులు వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను బుధవారం పరిశీలన చేసినట్లు ఎంపీడీవో వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ యాడికి మండల వ్యాప్తంగా 735 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా బుధవారం 281 మంది అభ్యర్థుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల, ఆదాయం తదితర ధ్రువపత్రాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేసినట్లు తెలిపారు.

## అనారోగ్యంతో వైసిపి కార్యకర్త మృతి
## ఆర్థిక సహాయం అందించిన వైసిపి నాయకుడు దాసరి వెంకటరమణ



శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ఈడిగ నరసింహుదు(65) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నాగలగుడ్డం వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి వెంకటరమణ గ్రామానికి వెళ్లి ఈడిగ నరసింహుదు భౌతికకాయానికి నివాళులర్పించి భార్య కృష్ణవేణి. కుమారుడు ఆటో నాగరాజుకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్లప్ప. జగన్మోహన్ రెడ్డి. నాగ లింగమయ్య. దైవ యత్నం.ఎం మల్లికార్జున. ప్రభాకర్. రమేష్ బాబు. యోగేంద్ర రెడ్డి. మహేందర్ రెడ్డి. జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నేరాలపై సమీక్ష -డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



ఉరవకొండ, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ పి. నాగమద్దయ్య ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలను ఆయన సమీక్షించారు, సిబ్బంది పనితీరు సమీక్షించారు. తదుపరి విడపనకల్ గ్రామం నందు వైన్ షాపు నందు తనిఖీ నిర్వహించారు. అనంతరం విడపనకల్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ మరియు డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ పోస్ట్ పనితీరు సమీక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు, చెక్పోస్ట్ నందు సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో అనంతపూర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీమతి రేవతి ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఇన్స్పెక్టర్ కవిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కూడేరు వైసిపి రూరల్ మండల యువజన విభాగం అధ్యక్షులుగా కేశన్న



కూడేరు, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు గ్రామానికి చెందిన బోయ కేశన్న దీర్ఘకాలంగా వైసీపీ నమ్ముకొని పార్టీలో తనదైన శాలిలో ఆత్మవిశ్వాసంతో వైసిపి పార్టీలో పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అందరితో కలిసి మెలిసి అన్నదమ్ములు అక్కచెల్లలను సోదరి భావంతో పనిచేస్తు పార్టీని బలోపేతం చేయడంలో పార్టీ అధిష్టానం గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదగడంతో రాష్ట్ర వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, యువ నేత ప్రణయ్ రెడ్డి చొరవతో కూడేరు రూరల్ మండల అనుబంధ యువజన విభాగం అధ్యక్షులుగా ఇప్పేరు కేశన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడేరు రూరల్ మండలం యువజన విభాగం అధ్యక్షులు ఇప్పేరు కేశన్న మాట్లాడుతూ కూడేరు రూరల్ మండలంలో వైఎస్ఆర్సిపి వివిధ అనుబంధ విభాగాలతో కలిసిమెలిసి క్రమశిక్షణ, బాధ్యత, చిత్తశుద్ధి అంకితభావంతో పార్టీకి పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి రూరల్ మండలం యువజన విభాగం అధ్యక్షునిగా నియమించినందుకు వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కి అలాగే యువనేత ప్రణయ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కొప్పలకొండ గ్రామానికి మహిళకు అరుదైన చికిత్స. వంశీ హాస్పిటల్



అనంతపురం, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం సుబ్బన్న అనే 74 సంత్సరాలవయో వృదురాలు కొప్పలకొండ (గ్రామం), గార్లదిన్నె (మండలం) చెందిన పెద్దాయనకి విపరీతమైన కడుపు నొప్పి, పొత్తి కడుపు విస్తరణ, వాంతులు, రక్తపు విరోచనాలు, జ్వరం, ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది, చెమట పట్టడం, నీరసంతో హుటాహుటిన అనంతపురంలో ఒక ప్రైవేట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్ళారు. ఇక్కడ పేషంట్ కి ఐ. సి. యు లో అబ్జర్వేషన్ లో ఉంచాలి అని చెప్పారు లేదా బెంగుళూరు కి వెళ్ళండి అని చెప్పి పేషంట్ చాలా కష్టమే అని అన్నారు. అలానే ఇబ్బంది పడుతుండడంతో భరించలేని నొప్పి ఉండడంతో తెలిసిన వాళ్లని అడగడంతో, వాళ్లు చెప్పడంతో అనంతపూర్ లోని అరవింద్ నగర్ 1స్ట్ క్రాస్ లో ఉన్న వంశీ హాస్పిటల్ కి రావడం జరిగింది. అక్కడ అరవింద్ నగర్ 1%ర్% క్రాస్ లో వంశీ హాస్పిటల్ లో (ఎమర్జెన్సీ %డ% ఐసీయూ స్పెషలిస్ట్) డాక్టర్.యం.విజయ్ పాల్ రెడ్డి అక్కడ ఐసీయూ లో అడ్మిట్ అయిన పేషంట్ కి సరైన వైద్యం అందించడం జరిగింది. చాలా క్రిటికల్ కండిషన్ లో పేషంట్ ఉన్నారు అని పేషంట్ వాళ్లకు చెప్పడం జరిగింది. రకతహీనత, ప్లేట్లెట్స్ తక్కువగా ఉండడం (థ్రోంబోసైటోపెనియా), ఊపిరితిత్తులు, కిడ్నీ, మూత్రం మరియు కాలేయంలో ఇన్ఫెక్షన్లు పాటు కుడి ఊపిరితిత్తులో నీరు ఉండడం, అసైటిస్ (అసచిట్స్ ) మరియు జలోదరంలో రక్తం ఉంది అని చెప్పడం జరిగింది. థెరప్యూటిక్ అసైటిక్ ట్యాపింగ్ ద్వారా రెండు లీటర్ల జలోదరంలో రక్తం ద్రవంని బయటికి తొలగించడం జరిగింది. ఏనిమిది రోజులు తర్వాత పేషంట్ పూర్తిగా కోలుకోవడం జరిగింది. డాక్టర్.విజయ్ పాల్ రెడ్డి పేషంట్ ని కుటుంబానికి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేయడం జరిగింది. దీనికి పేషంట్ కుటుంబసభ్యులు వైద్యం అందించిన డాక్టర్.యం.విజయ్ పాల్ రెడ్డి కి మరియు ఆయన వైద్య బృందంకి (వంశీ హాస్పిటల్ యాజమాన్యం మరియు వంశీ హాస్పిటల్ లో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్) కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ కాంట్రాక్టు సిబ్బందికి జీతభత్యాలు చెల్లించాలని అధికారులకు వినతి




యాడికి, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)
యాడికి మేజర్ పంచాయతీ కార్యాలయం నందు పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి జీతభత్యాలు చెల్లించాలని కాంట్రాక్టు సిబ్బంది బుధవారం యాడికి మండల ఎంపీడీవో వీర్రాజుకు, ఈ వో ఆర్ డి శశికలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ సిబ్బంది మాట్లాడుతూ మాకు గత నాలుగు నెలల నుండి జీతభత్యాలు చెల్లించడం లేదని, మాకు ఇంటి యందు పూట గడవడానికి కూడా కష్టంగా ఉందని, ఈ విషయం గురించి గత రెండు నెలల నుండి పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన ఫలితం లేదని, ఇప్పటికైనా మా మీద దయ ఉంచి మాకు రావాల్సిన జీతభత్యాలను తక్షణమే చెల్లించి మాకు న్యాయం చేయాలని, ఇప్పటినుండి అయినా ప్రతి నెల జీతాలు చెల్లించాలని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో కాంట్రాక్టు సిబ్బంది అయినా స్వీపర్లు, వాటర్ మ్యాన్లు, ఎలక్ట్రిషన్లు, తదితరులు పాల్గొన్నారు

## అపురూపం.. పర్వతేశ్వర ఆలయం - గోపురాలపై ఇతిహాసాల చిత్రాలు.



ఉరవకొండ, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)
మండల పరిధిలోని రాయంపల్లి లో శ్రీ కృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన పర్వతేశ్వర ఆలయం శిల్పకళలకు కాణాచిగా పేరొందింది. వీటిని తిలకించడానికి భక్తులు ఇటీవల బాగా వస్తున్నారు. కర్ణాటక నుంచి ఇక్కడకు వలస వచ్చిన సిద్దేశ్వర అవధూత ఈ క్షేత్రంలో ఆకలి దప్పులతో అలమటిస్తున్న ప్రజలను చూసి మనసు చలించడంతో తనువు చాలించారు.
– ఈ క్షేత్రంలో ప్రజలు పాడిపంటలకు కొదవ రాకూడదని కోరుతూ జీవ సమాధి పొందారనేది నానుడి. నాటి నుంచి నేటి వరకు ప్రతి ఏటా మార్చి మాసంలో ఆయన సమాధికి పూజలు చేసి రథోత్సవం చేసుకోవటం ఈ ప్రాంత ప్రజల ఆనవాయితీ.
– కనిపించని కరవు జాడ: ఆయన సమాధికి పూజలు ఆరంభించిన నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో కరువు జాడే లేదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాలానుగుణంగా ఇక్కడ ఆలయం రూపు దిద్దుకుంది. శిల్పకళలకు ముఖద్వార, గర్భాలయా గోపురాల శిల్ప కళా నైపుణ్యం ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికీ ఏమాత్రం చెక్కుచెదరకుండా సజీవ సాక్షిగా ఉండటం గమనార్హం. గోపురం అందాలు భక్తులను బాగా ఆకర్షిస్తున్నాయి. అప్పట్లో వీటిని సున్నం, గారా, మిశ్రమం చేసి గుండు రాతి కింద వేసి రుబ్బి నిర్మించారు. రెండు గోపురాలపై అద్భుత శిల్పాలు రామాయణ, భాగవతం చాటి చెప్పే చిత్రాలను ముఖద్వార గర్భాలయ గోపురాలపై శిల్పులు చెక్కారు
– గోపురాలపై శిల్పాచార్యులు చూపిన ప్రతిభా, పాటవాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి స్వామివారి దర్శనం అనంతరం గోపురాలను తిలకించి భక్తులు తన్వయత్వం చెందుతారు. గోపురాలపై సప్తవర్ణాలు వినియోగించారు. ఎండకు ఎండీ వానకు తడుస్తున్నా
ఆలయ రంగులు మాత్రం చెక్కుచెదరటం లేదు. పైగా సూర్య కిరణాలు గోపురాలపై పడితే రంగులు తల తల మెరుస్తున్నాయి. రాయంపల్లి నారమెట్ల వ్యాసాపురం నింబగళ్ళు తదితర గ్రామాల భక్తులు ఆలయాన్ని నవీకరించారు. చుట్టూ బండ పరుపులు వేయించారు అంతర్భాగంలో నాపరాళ్ళు వేశారు. భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు నిర్మించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు స్వామిగా పర్వతేశ్వరుడు భక్తుల పూజలందుకుంటున్నారు.

## కూడేరు మండల వైసిపి అనుబంధ విభాగం కమిటీలను నియమించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



కూడేరు, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఆయా నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి భవిష్యత్తు కార్యచరణలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి కూడేరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను నియమించారు. కూడేరు మండల వైయస్సార్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గా బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఉదిరిపికొండ కుమ్మర రామ్మోహన్, ముద్దలాపురం ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శులు గోటుకూరు హనుమంత్ రెడ్డి, కమ్మూరు రంగారెడ్డి, మరుట్ల-1 శ్రీనివాసులు, కరుట్లపల్లి శంకరయ్య, కార్యదర్శులుగా కలగళ్ల జయమ్మ, ఎం ఎం హల్లి బోయ ఎర్రిస్వామి, గోటుకూరు గోవిందు, మరుట్ల-1 నాగేష్, నాగిరెడ్రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త , మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మండల విభాగంలో అంకితభావంతో పనిచేయడానికి బుధవారం రోజున నూతన కమిటీని ప్రకటించింది. అదేవిధంగా కూడేరు రూరల్ మండలం అనుబంధ విభాగం కమిటీలను రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కమిటీలలో యువజన విభాగం అధ్యక్షులుగా ఇప్పేరు కేశన్న 7989414995 మహిళా విభాగం కలగళ్ల, జయమ్మ 9676932251, రైతు విభాగం జల్లిపల్లి సిద్ధారెడ్డి, బీసీ సెల్ విభాగం నాగిరెడ్డిపల్లి సుబ్బయ్య, ఎస్సీ సెల్ విభాగం కూడేరు శంకర్ నాయక్, మైనార్టీ సెల్ విభాగం కూడేరు సర్దార్ వలి, క్రిస్టియన్ విభాగం కలగళ్ల సీతంబరయ్య, విద్యార్థి విభాగం జల్లిపల్లి రాగి గణేష్, పంచాయతీరాజ్ విభాగం కొర్రకోడు చంద్రశేఖర్, ఆర్టిఐ విభాగం మరుట్ల-3 పరమేష్ రెడ్డి, వాలంటరీ విభాగం కూడేరు విజయభాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం అరవకూరు రామాంజనేయులు, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ కూడేరు లక్ష్మీ నరసయ్య, సాంస్కృతిక విభాగం కమ్మూరు సంగప్ప, సోషల్ మీడియా విభాగం శివరాంపేట లక్ష్మణ యాదవ్, వికలాంగుల విభాగం అరవకూరు పెద్దన్న, ప్రచార విభాగం మరుట్ల-2 శ్రీనివాస్ నాయుడు, ఎస్సీ సెల్ అంతర్గంగా నరసింహులు,ను నియమించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## బీసీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లను పరిశీలించిన ఎంపీడీవో




ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు బీసీ కార్పొరేషన్ మరియు ఇతర కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్ నందు అప్లై చేసుకున్న దరఖాస్తుదారుల ధ్రువీకరణ పత్రాలను బుధవారం రోజున పరిశీలించారు. రుణాల కోసం 200 మంది దరఖాస్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ. లక్ష్మీ నరసింహ, బ్యాంకు అధికారులు బాల కొండన్న, యమున, తదితరులు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, ప్రభాకర్, రంగనాథ్, మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన ఎంపీడీవో



కూడేరు, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు బీసీ కార్పొరేషన్ మరియు ఇతర కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్ నందు అప్లై చేసుకున్న దరఖాస్తుదారుల ధ్రువీకరణ పత్రాలను ఎంపీడీవో బ్యాంక్ అధికారులతో కలిసి బుధవారం రోజున పరిశీలించారు. రుణాల కోసం 393 మంది దరఖాస్తు చేసుకోగా 152 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, బ్యాంకు అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నసనకోట ఎంజెపి పాఠశాల అప్ గ్రేడ్ పై హర్షాతిరేకాలు



రామగిరి, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
రామగిరి మండలం నసనకోట ఎంజెపి గురుకుల పాఠశాల ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడం మైలురాయిగా నిలిచిందని వారు అభిప్రాయపడుతున్నారు.
ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఏపి ముత్యాలు, (దళిత సైన్యం ). విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని వారు పేర్కొన్నారు.
పాఠశాల అప్ గ్రేడ్ వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అక్క గారు నిరంతర కృషి ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. గతంలోనే ఆమె ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్లి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపారని గుర్తు చేసుకున్నారు. మా అక్క గౌరవ నియులు అయిన ఎంఎల్ఏ పరిటాల సునీతమ్మ గారి పట్టుదల కృషి కి ఈ ప్రాంతపు ప్రజానీకం తరుపున హర్షం వ్యక్తం చేస్తూ.....

## బూదిగుమ్మ శ్రీ సంజీవయ్య స్వామి హుండీని లెక్కించిన ఎండోమెంట్ అధికారులు



బెలుగుప్ప, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
బెలుగుప్ప మండలం స్థానిక మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపన వెలిసినటువంటి ప్రసిద్ధిగాంచిన పురాతన పుణ్యక్షేత్రం బుదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి వారికి మాఘమాసం విశిష్టమైన దినం కావడంతో బుదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి తిరణాలను భక్తిశ్రద్ధల నడుమ 16 -2 -2025 తేదీ శనివారం రోజున దిగ్విజయంగా ముగేయడంతో ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి, మరియు గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు దేవస్థానం సన్నిధిలో బుధవారం రోజున హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుదిగమ్మ శ్రీ సంజీవరాయ స్వామి
హుండీ లెక్కించగా 1,36850/-రూపాయలు, మరియు
శ్రీ బూదిగుమ్మ వెంకటరమణ స్వామి హుండీ ఆదాయం 18,605/-వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అక్కిరెడ్డి తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన దండు శ్రీనివాసులు



శింగనమల, ఫిబ్రవరి 19 (అనంత ప్రభ)
తరిమెల గ్రామానికి చెందిన అంగజాల లక్ష్మీదేవి అంగజాల బాలయ్య కుమార్తె అఖిల వివాహము శుభకార్యమునకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆ కుటుంబా నికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నూతన రథ నిర్మాణానికి రూ.25,112-00లు విరాళాలు అంద జేత



ఉరవకొండ, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ నిర్మాణానికి ముగ్గురు భక్తులు రూ. 25,112/లు విరాళాలు అందజేసినట్లు దేవస్థానం ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ

1) శ్రీమతి పి.రాజేశ్వరి (హెడ్ మాస్టర్, సెంట్రల్ స్కూల్ ఉరవకొండ ), శ్రీ పి. నాగభూషణం అనంతపురం వారు -రూ 10,101-00లు

2)శ్రీమతి పత్తిపాటి వరలక్ష్మి, బెంగుళూరు రూ 10,000-00లు అలాగే

3) మీనుగ డంగూరు సుంకన్న, ఉరవకొండ వారు -రూ 5,011-00లు విరాళాలు అందజేసినట్లు ఈవో తెలిపారు. విరాళాలు అందజేసిన భక్తుల పేరిట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దాతల పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు.

## సాహితీ సేవలో బడిపంతులు.

ఉరవకొండ, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)

ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సాహితీ సేవలో రాణిస్తున్నారు. అనువాద రచనలో ఆయన దిట్ట. రచనలో తనదైన శైలిని చాటుతున్నారు. మంచి అనువాద కథా రచయితే కాకుండా అనేక గేయాలు కవితలు రచించి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

- చింతా రంగనాయకులు జిల్లాలో ఈయన పేరు తెలియని కవులు సాహితీ ఆరాధకులు ఉండరంటే అతిశయోక్తి కాదు. వృత్తిలో రాణిస్తూనే ప్రవృత్తిలో రచన పై దృష్టి సారిస్తున్నారు. వివిధ దేశాల కథలను అనువదించారు. తెలుగు ఆంగ్లం, హిందీ భాషల్లో మంచి ప్రవేశం ఉన్న చింతా రంగనాయకులు కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన పలు భాషల కథ సంకలనాలను నుంచి మంచి కథలను గుర్తించి వాటిని అనువదిస్తున్నారు. తమిళం కన్నడ మలయాళం ఒరియా బెంగాలీ గుజరాతి మరాఠీ రాజస్థానీ హిందీ ఉర్దూ నుంచి 300 కి పైగా తెలుగులోకి అనువదించారు. వియత్నాం హంగేరి చెకోస్లో వేకియా కథలు కూడా వీటిలో ఉన్నాయి.



పలు పత్రికల్లో ప్రచురణ:1991 లో లక్కీ మే కిలానా అనే హిందీ కథను తెలుగులో గుహకు ఆవల పేరున మొదటిసారిగా అనువదించారు. ఇది విపుల మాసపత్రికలో ప్రచురితమైంది. నవజ్యోతి కళానికేతన్ వారు బళ్లారిలో రావుగావా కళామందిర్ లో నిర్వహించిన నాటక పోటీల్లో ఆయన రచించిన కడుపు కొట్టాలా, రాయదుర్గంలో జరిగిన పోటీల్లో క్షీర సాగర మదనం నాటకాలకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వివిధ వార పత్రికల్లో ఎన్నో పోటీ కథ లకు ప్రథమ ద్వితీయ బహుమతులు తీసుకున్నారు. ఎన్నో పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంపూర్ణ అక్షరాస్యతపై అనేక ఉపన్యాసాలు వ్యాసాలు రాసి శిక్షణ తరగతులు నిర్వహించి జిల్లా స్థాయి అధికారులతో నొప్పులు పొందారు. రాయలసీమలో హరిజన హాస్టల్ స్థాపకులు గట్టు వెంకటరమణ అప్ప పురస్కారాలు అందుకున్నారు.

సాహిత్య రంగంలో గుర్తింపు: రంగనాయకులు సాహిత్య అనువాద వృత్తిలో చేసిన సేవలకు గుర్తింపు లభించింది. పలుచోట్ల ఆయన సత్కారాలు అందుకున్నారు. ముఖ్యంగా ఆయన రచించిన పుస్తకాలు ప్రచురణ పొందాయి. అనువాదంలో ఆయన చేసిన రచనలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సాహిత్యమే ఊపిరిగా రంగనాయకులు ప్రస్థానం కొనసాగిస్తున్నారు.

కేంద్ర సాహితీ అవార్డు తీసుకోవటమే రంగనాయకులు జీవితాశయం : సాహితీ ప్రజలకు అర్థమయ్యే పదవిన్యాసాలతో అనువాదం చేసినప్పుడే ఉత్తమ కథగా నిలిచి ప్రశంసలు అందుకుంటుంది. ఆయన కథలు ఎన్నింటినో చతుర విపుల మాస పత్రికల్లో ప్రచురితమయ్యాయి. విద్యార్థి దశ నుంచి మంచి రచనలపై ఉన్న ఆసక్తితో కథలు కవితలు రాశారు. జిల్లాలో పేరు పొందిన కవులు ప్రముఖ రచయిత చిలుకూరి దేవపుత్ర, సింగమనేని సహకారంతో ఆయన అనువాద బ్రహ్మగా రాణిస్తున్నారు. ఎప్పటికైనా కేంద్ర సాహితీ అవార్డును అందుకోవడమే టార్గెట్ గా రచనలు సాగిస్తున్నారు

## ఘనంగా ఉరవకొండ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు భీమరాజ్ కుమారుడి వివాహ వేడుకలు



ఉరవకొండ, ఫిబ్రవరి 19(అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని శిరిడీ సాయిబాబా ఆలయం లో బుధవారం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు భీమరాజ్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్యనాయకులు,బంధువులు భారీఎత్తున హాజరయ్యి నూతన వధూవరులు నీలకంఠ ,(బన్నీ) పవిత్ర ను ఆశీర్వదించారు ముఖ్య అతిథులుగా ప్రజా కవచం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సూఫీ కరీం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాక స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డా అనిల్ కుమార్ అనంతపురం పర్యాటన

తాడిపత్రి , ఫిబ్రవరి 19(అనంత ప్రభ)

రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాక స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డా అనిల్ కుమార్ అనంతపురం పర్యాటనలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాక కార్యాలయం లో డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి తో పాటు కలిసి హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ప్రకారం తల్లి బిడ్డల వైద్య సేవలు మరియు హర్హత గల గర్భిణి ల నమోదు విషయం లో తక్కవ గ నమోదు చేసిన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో పాటు జిల్లాలో మిగిలిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో వీడియో కాన్ఫ-రెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించడం.

ఈసందర్భంగా ఆడిషన్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లోని వైద్య సిబ్బంది



వైద్య శాక ద్వారా తల్లి బిడ్డలకు అందించే అన్ని రకాల వైద్య సేవలు తప్పని సరిగా అందించాలని ఆదేశించారు.

ఈ కారక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా యుగంధర్ , డా అనుపమ , డా రవిశంకర్ ,యస్ ఓ మహ్మద్ రఫీ , కిషోర్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## తాడిపత్రి పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లలో వింత పరిస్థితిలు,

తాడిపత్రి , ఫిబ్రవరి 19(అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లలో వింత పరిస్థితిలు, తక్కువ వేతనం ఎక్కువ పని గంటలు ప్రైవేట్ టీచర్ల మనోవేదనలు, కొన్ని స్కూళ్లలో మరియు వింత పరిస్థితులు, కేవలం కాల సమయం అనగా పిరియడ్ 45 నిమిషాల కాలాన్ని కేవలం 1500, 2000, పని జరుపుకుంటున్న ప్రైవేట్ యాజమాన్యాలు. ఇకపోతే వందలు, వేళలో, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులు, ఒక్కొక్క క్లాస్ నందు 25 నుంచి 35 పైసలుకు విద్యార్థులు, కనీసం మౌలిక సదుపాయాలు, అనగా, గ్రౌండ్ సదుపాయం, త్రాగడానికి మంచినీరు, పిరియడ్ కాలమానాలు ఆగుపించని దృశ్యాలు, టీచర్ల విద్య అర్హతలు, ఏ ఏ పాఠశాలల్లో ఎలా ఉన్నాయో పట్టించుకోలేని పరిస్థితి, మరి బోధన సమయాలు ఉదయం 8:45 నుండి, 12 50 వరకు, మధ్యాహ్నం ఒకటి నలభై ఐదు నుండి, రాత్రి 8 గంటల వరకు కేవలం మునుముందు పాఠ్యాంశాలను 9 నుండి టెన్త్ కు బోధిస్తున్న కొన్ని పాఠశాలలు, మరియు వేసవికాలం రాత్రి సమయాలలో విద్యార్థుల అవస్థలు అగమ్య గోచరం. కేవలం , ధన సంపాదనే ముఖ్యంగా పాటిస్తున్న ప్రైవేటు పాఠశాలలు, పిల్లలు తల్లిదండ్రుల వద్ద గడిపే సమయం రాత్రిళ్ళు చాలా తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఎవరు? పాఠశాల యాజమాన్యాల, లేక వారి ధనార్జన?







## ఈ కూరగాయలు తింటే గ్యాస్ సమస్యలు వస్తాయి..



సమస్య వస్తుంటుంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎంతలా అంటే ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. ఛాతీపై బరువుగా ఉంటుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్ తీసుకున్న తర్వాత కడుపులో గ్యాస్ ఫామ్ అవుతుంది. అవేంటో తెలుసుకోవాలి. ఈ సమస్యని పోగొట్టేందుకు మెడిసిన్ అవసరం.

న్యూట్రిషనిస్టుల ప్రకారం..

న్యూట్రిషనిస్ట్ లవనీత్ బాత్రా ప్రకారం, ఉల్లిపాయ, వెల్లుల్లి, క్యాబేజీ తింటే వెంటనే గ్యాస్ వస్తుంది. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ సమస్య నుండి బయటపడేందుకు ఓ రెసిపీ ఉంది. కానీ, ఏయే ఫుడ్స్ గ్యాస్‌ని ఉత్పత్తి చేస్తాయని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

న్యూట్రిషనిస్టుల చెబుతున్నదేంటంటే..

ఉల్లిపాయ వెల్లుల్లి

ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఎక్కువ మొత్తంలో ఫ్రక్టాన్లు ఉంటాయి. ఈ మూలకాల్లో కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపులో తీవ్రమైన వాయువుని సృష్టిస్తాయి.

బ్రకోలీ..

జీర్ణించుకోలేదు. ఈ కారణంగా ఉబ్బరం ఏర్పడుతుంది. కాబట్టి, వీటిని తినేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలి.

బీన్స్..

పప్పుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది. అయితే, బీన్స్‌లో హై ఫైబర్, ఒలిగోశాకరైడ్స్ ఉంటాయి. కాబట్టి, వీటిని తిన్నప్పుడు ఉబ్బరంగా ఉంటుంది. ఇందులో బాడీలో విచ్ఛిన్నం కానీ చక్కెర పదార్థాలు ఉంటాయి.

పచ్చికూరగాయలు..

చాలా మంది పచ్చి కూరగాయలతో సలాడ్ చేసుకుని తింటారు. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అందుకే వీటిని తిన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏం తినాలి. ఏవి తినకూడదో తెలుసుకోవాలి.

కూల్ డ్రింక్స్

నిజానికి చాలా మంది కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తాగుతారు. దీని వల్ల గ్యాస్ తగ్గిపోతుందని అనుకుంటారు. కానీ, ఇందులో కార్బన్ డై ఆక్సైడ్ ఉ ంటుంది. ఇది కడుపులోకి ప్రవేశించినప్పుడు గ్యాస్ట్రిక్ నొప్పికి కారణమవుతుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఉబ్బరం, త్రేన్పుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ఆయుర్వేద ట్రీట్‌మెంట్..

ఆహారం తీసుకున్నాక 30 నిమిషాల తర్వాత సెలెరీ, సోంపు, జీలకర్ర కషాయాలు తీసుకుండి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాల కషాయం తీసుకోవడం మంచిది.

ఉప్పుని తగ్గించండి.

నెమ్మదిగా, బాగా నమిలి తినండి

పుష్కలంగా నీరు తాగాలి.

## ఈ 5 పాటిస్తే బరువు తగ్గడం ఖాయం..

బరువు తగ్గాలనకుకోవడం ఈజీనే. కానీ, బరువ పెరగకుండా ఫుడ్ క్రేవింగ్స్‌ని కంట్రోల్ చేసుకోవడం కష్టం. దీనికోసం కొన్ని పాటించాలి. అవేంటి.. వాటిని వాడడం వల్ల కలిగే లాబాలు ఏంటి.. దీంతో బరువు తగ్గుతారా తెలుసుకోండి.

బెస్ట్ ప్లాన్..

బరువు తగ్గడానికి ముందుగా ఏం తినాలి.. ఏం తినకూడదు. ఏ వర్కౌట్స్ చేయాలి. ఎలా చేయాలి. అనేది ఆలోచించాలి. ఆ విధంగానే బరువు తగ్గాలి. వీటిలో మీరు ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారనేది నిర్ణయించుకోవాలి. ఆ విధంగానే దానికి కట్టుబడి ఉండాలి.

హెల్దీ డైట్..

అదే విధంగా, మంచి హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ బదులు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. తృణధాన్యాలు తీసుకోవాలి. చికెన్ చేపలు, బీన్స్, శనగల వంటివి తీసుకోవాలి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

ఇష్టమైన వర్కౌట్..

మీరు వర్కౌట్ కూడా ఎంచుకోవచ్చు. ఇవన్నీ ఎనర్జిటిక్‌గా ఉండాలి. మీకు వీలున్న టైమ్‌లో నచ్చిన ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. అందులో డ్యాన్స్‌లు కూడా ఉండొచ్చు. ఏవైన సరే మీకిష్టమైన వర్కౌట్స్ చేయొచ్చు. ఇందులో మీరు ప్రయోగాలు కూడా చేయొచ్చు.

మంచి పార్ట్‌నర్..

మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు మీ చుట్టూ ఉన్న పరిస్థితులు వాటికి బ్రేక్ చేస్తాయి. అందులో ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్ళడం లాంటివి కూడా ఉన్నాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. మీరు మీలానే బరువు తగ్గాలనుకునేవారితో ఉంటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

మంచి నిద్ర



హెల్దీగా బరువు తగ్గడానికి మంచి మార్గాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ఒత్తిడిని దూరం చేసి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోండి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



AP 4PG 20 02 2025 thursday qxp_Layout 1 20-02-2025 05:44 AM Page 4



# చిక్కుల్లో సమంత ప్రాజెక్ట్.. కోట్ల రూపాయలు పక్కదారి!





స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన కెరీర్ పైనే ఫుల్ ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత పూర్తిగా ఫిల్మ్స్ పైనే దృష్టి సారించింది. కానీ అనుకోకుండా ఆమె ఆరోగ్యం దెబ్బతిని కాస్తా బ్రేక్ పడింది. మయోసైటిస్ వ్యాధితో సమంత దాదాపు రెండేళ్ల పాటు ఇబ్బంది పడింది. నరాల బలహీనత గల ఆ వ్యాధి కారణంగా ఏకంగా ఏడాది సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు, శ్రేయోభిలాషులు ఎంతగానో కోరుకున్నారు. అందరి ప్రార్థనల మేరకు సమంత కోలుకుంది. ఇక కొద్ది నెలల నుంచి మంచి తన ప్రాజెక్ట్స్ ల్లో బిజీగా కనిపిస్తోంది.

తెలుగు చివరిగా సమంత రెండేళ్ల కింద 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఆ తర్వాత నుంచి తెలుగులో ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. రీసెంట్ 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని ప్రకటించినా సాలిడ్ అప్డేట్ అయితే రాలేదు. దీంతో సామ్ బాలీవుడ్ లోనే ఫుల్ బిజీ అవుతోంది. 'ది ఫ్యామిలీ మెన్' సిరీస్ నుంచి అక్కడే సామ్ ఎక్కువగా సినిమాలపై ఆసక్తి చూపిస్తోంది. ఈ క్రమంలోనే అమెజాన్ ప్రైమ్ నిర్మించిన క్రేజీ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ'తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మొదటి సీజన్ హిట్ అవ్వడంతో రెండో సీజన్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.

ఇదిలా ఉంటే... సామ్ చేతిలో ఉన్న ఓ ప్రాజెక్ట్ చిక్కుల్లో పడటం షాక్ కు గురిచేసింది. ఆమె నటిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ 'రక్త్ : బ్రమండ్'. సమంత డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది. ఈ సిరీస్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నెట్ ఫ్లిక్స్ లాంటి పెద్ద సంస్థ ఈ సిరీస్ ను నిర్మిస్తుండటం విశేషం. దర్శకుడు రహి అనిల్ బర్వే తెరకెక్కిస్తున్నారు. ఆదిత్య రాయ్ కపూర్, నటి వామికా గబ్బి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొన్నటి వరకు ఈ సిరీస్ షూటింగ్ సాఫీగానే సాగింది. కానీ బడ్జెట్ లో దోపిడీ జరుగుతుందనే నెపంతో షూటింగ్ ను తాత్కాలికంగా నిలిపివేశారంట. కొంతమాత్రం షూటింగ్ కే సగానికిపైగా బడ్జెట్ ఖర్చు అవ్వడమే దానికి కారణమంటున్నారు.

రక్త్ : బ్రమండ్... నిర్మిస్తున్నవారిలో ఒక ప్రొడ్యూసర్ దుర్భుతితో కోట్ల రూపాయాలను పక్కదారి పట్టిస్తున్నారంట. టీమ్ ఆయన్ని విచారణ చేసి, ఆ తర్వాత షూటింగ్ మొదలు పెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ సిరీస్ కేవలం 26రోజులు మాత్రమే షూటింగ్ జరుపుకుంది. అంతలోనే కోట్ల రూపాయాల స్కామ్ అంటూ ప్రాజెక్ట్ కు బ్రేక్ పడిందని తెలుస్తోంది.

మరోవైపు సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ కు నిత్యం అందుబాటులోనే ఉంటోంది. వరుసగా పోస్ట్ లు పెడుతూ వస్తోంది. వాటితోనూ సమంత రెండో పెళ్లికి సిద్ధమవుతుంది అంటూ పుకార్లు గుప్పుమంటున్నాయి. ఇటీవల నాగచైతన్య – శోభితా కలిసి ఎక్కువ కనిపించడం.. సమంత పెట్టిన పోస్టులు రిలేటెడ్ గా ఉన్నాయంటూ మొన్నటి వరకు సోషల్ మీడియాలో రచ్చ జరిగిన విషయం తెలిసిందే. ఇక సమంత మాత్రం ప్రస్తుతం తన ప్రాజెక్ట్స్ తోనే బిజీగా ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా





దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆపరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com